రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 322 | హైదరాబాద్ | బుధవారం 30 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## 70 ఏండ్లు పైబడిన అందరికీ ఆయుష్మాన్ భారత్

ఎయిమ్స్ దవాఖానల్లో డ్రోన్ సేవలు



-2లో

-3లో

## దీపోత్సవానికి ముస్తాబవుతున్న అయోధ్య.. 28 లక్షల దీపాలతో ప్రపంచ రికార్డుకు సిద్ధం





# మూసీ ప్రక్షాళనపై వెనక్కు తగ్గేదే

- నవంబరు ఒకటిన ప్రాజెక్టుకు శంఖుస్థాపన
- ఆ వెంటనే టెండర్లను ఆహ్వానిస్తాం
- ఈ అంశంపై త్వరలో అఖిలపక్షం
- కేటీఆర్, హరీశ్, ఈటల మీ ప్రతిపాదనలూ తెలపండి
- దీపావళి అంటే చిచ్చుబుడ్లు.. కానీ ఫామ్‌హౌస్‌లోసారాబుడ్లు దొరికాయి
- దావత్ అంటే విదేశీ మద్యం బాటిళ్లు, క్యాసినో కాయిన్లా?
- రాజకీయాల్లో కేసీఆర్ పనైపోయింది
- కేటీఆర్ కోసం హరీశ్‌ను వాడతా
- పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

మూసీ ప్రక్షాళనపై వెనక్కు తగ్గేదే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దానిపై ముందుకే వెళతామని ఆయన వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన పనులకు నవంబరు ఒకటిన శంఖుస్థాపన చేస్తామని వెల్లడించారు. అదే నెలలో టెండర్లను ఆహ్వానిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రతిపక్షాలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని వివరించారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు సైతం సిద్ధమని తెలిపారు. వారు తమ తమ ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో సీఎం రేవంత్%ొ% పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ ప్రక్షాళన, దానిపై ప్రతిపక్షాల విమర్శలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ హయాంలోని అప్పులు, అప్పట్లో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ తదితరాంశాలపై ఆయన ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారిపై ముఖ్యమంత్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవానికి సంబంధించి హైదరాబాద్ బాపూఘాట్ నుంచి పనులను ప్రారంభిస్తామని సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు. అక్కడి నుంచి 21 కిలోమీటర్లు వెనక్కి అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీటిని తరలిస్తామనీ, ఇందుకోసం టెండర్లను ఆహ్వానిస్తామని అన్నారు. మూసీ అభివృద్ధిపై అధ్యయనం కోసం హైదరాబాద్ నగర ప్రజా ప్రతినిధులను, కార్పొరేటర్లను దక్షిణ కొరియలోని సియోల్‌కు పంపుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన వల్ల రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీని ప్రక్షాళన చేస్తే మరింత అందమైన, అద్భుతమైన నగరంగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై కావాలనే చర్చకు తెరలేపామని అన్నారు. ఈ క్రమంలో మూసీని బాగుచేసే నాయకుడు దొరికాడంటూ

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్ మరింత వేధించొచ్చు.. ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి.. కేటీఆర్ పిలుపు

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ. 18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేయడంతో, ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని ఈఆర్సీని ఒప్పించగలిగామని కేటీఆర్ అన్నారు. మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి ఇప్పటి వరకు ప్రధాన ప్రతిపక్షం వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడం ఇదే మొదటిసారి అని కేటీఆర్ అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఈ సందర్భం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలపై అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈఆర్సీ ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తనతో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ఈఆర్సీని కలిసి విద్యుత్ చార్జీల పెంపును ఆపాలని కోరారని, ఆ తర్వాత జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి ప్రజల తరపున వాదనలను గట్టిగా వినిపించారన్నారు. తాను స్వయంగా సిరిసిల్లలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని ప్రజల వాదనను ఈఆర్సీకి ఒప్పించడం జరిగిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఈఆర్సీ ప్రజల నుంచి వచ్చిన తీవ్రమైన వ్యతిరేకతను, ప్రజాభిప్రాయ సేకరణను, ప్రధాన ప్రతిపక్షంగా తాము వినిపించిన వాదనలను పరిగణనలోకి తీసుకొని ప్రజలపై భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలపై భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈఆర్సీకి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి జిల్లా కేంద్రంతో పాటు, నియోజకవర్గ కేంద్రాల్లో విద్యుత్ చార్జీల పెంపును ఆపినందుకు ప్రజల తరపున సంబరాలు చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## వారు అబద్దాలు ఆడడం బాధించింది..వైఎస్సార్ అభిమానులకు విజయమ్మ సంచలన లేఖ



(ప్రజాతీర్పు ప్రతినిధి,అమరావతి)

ఏపీలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కుటుంబంలో జరుగుతున్న ఆస్తుల వివాదంపై ఎట్టకేలకు తల్లి విజయమ్మ స్పందించింది. గత కొన్ని రోజులుగా కొడుకు వైఎస్ జగన్, కూతురు షర్మిల మధ్య జరుగుతున్న ఆస్తుల పంపకంపై అసలు నిజాలు వెల్లడిస్తూనే వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డిలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం విజయమ్మ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులకు సుదీర్ఘ లేఖ రాశారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే బాధేస్తోందని, జరగకూడనివన్నీ నా కళ్ల ముందే జరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని, అబద్ధాల పరంపర కొనసాగకూడదనే ఉద్దేశంతో తాను స్పందిస్తున్నానని వెల్లడించారు. అమ్మగా నాకు ఇద్దరు సమానమే. అలాగే వైఎస్సార్ మాట కూడా ముఖ్యమే. ఆస్తులు ఇద్దరు బిడ్డలకు సమానం అనేది నిజం. నలుగురు పిల్లలకు ఆస్తులు సమానంగా ఉండాలన్నది వైఎస్సార్ ఆదేశమని తెలిపారు.

### వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి స్పృహ లేకుండా మాట్లాడడం బాధించింది

వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి స్పృహ లేకుండా, ఎన్నో అసత్యాలు మాట్లాడడం బాధించిందని అన్నారు. వైఎస్సార్ కుటుంబ పరువును తీస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ చేసింది ఆస్తులు పంచలేదని, ఉన్న ఆస్తులను ఒక్కొక్కరు చూసుకున్నారని స్పష్టం చేశారు. ఆస్తులకు ఆడిటర్‌గా ఉన్న విజయసాయి రెడ్డి అన్ని తెలిసి కూడా అవాస్తవాలు మాట్లాడారని ఆరోపించారు. వైఎస్సార్‌పై అభిమానం, ప్రేమ ఉంటే ఇతరులు ఎవరూ కూడా ఎక్కువగా మాట్లాడవద్దని, ఇతరులను రెచ్చగొట్టవద్దని లేఖలో పేర్కొన్నారు.

## ఈ దీపావళి చారిత్రాత్మకం : ప్రధాని నరేంద్ర మోదీ

-3లో



# కుటుంబ సర్వేతో ప్రజల్లో మార్పు

### లక్షలాది మంది జీవితాలకు మేలు: వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి

కుటుంబ సర్వేతో లక్షలాదిమంది జీవితాల్లో మార్పు వస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మంగళవారం ఖమ్మం జిల్లా మధిర తహసీల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహణ విధి విధానాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించినట్టు తెలిపారు.



ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల అభ్యున్నతికి, వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపర్చడానికి తగిన ప్రణాళికలు రూపొందించేందుకు ఈ సర్వేను ఉపయోగిస్తామని తెలిపారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని సూచించారు.

## కేరళ సీఎంకు తప్పిన ప్రమాదం.. కాన్వాయ్‌లోని వాహనాలు ఒకదానికొకటి ఢీ..

-3లో





## ఐ అండ్ పీఆర్ నూతన కమిషనర్‌కు డబ్ల్యూజేఐ అభినందనలు

### వినతి పత్రాల అందజేత

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం (ఐ అండ్ పీఆర్) కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.హరీశ్‌ను వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) రాష్ట్ర కమిటీ అభినందించింది. మంగళవారం సెక్రటేరియట్‌లో ఆయనను కలిసి పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించింది. అక్రిడిటేషన్ కమిటీల్లో, మీడియా అకాడమీలో, ప్రభుత్వం నియమించే వివిధ కమిటీల్లో తమ యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. దేశంలోని 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ యూనియన్ తెలంగాణలో చేపట్టిన కార్యక్రమాలను వివరించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి సంబంధించి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులను సవరించి, అన్ని జర్నలిస్ట్ సంఘాలకు కమిటీలో స్థానం కల్పించాలని కోరింది. అలాగే చిన్న, మాధ్యమిక పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫొటో, వీడియో జర్నలిస్టులు, మహిళా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కమిటీలలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూజేఐ) గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అనిల్ దేశాయ్, ప్రతినిధులు క్రాంతి, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఐ అండ్ పీఆర్ జేడీ శ్రీనివాస్‌తో సైతం ఈ బృందం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డిని కూడా ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాలు అందజేసింది.



## శ్రీశైలం మల్లన్న సన్నిధిలో మాజీ సీజేఐ ఎన్వీ రమణ

శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మ వార్లను సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దర్శించుకున్నారు. మంగళవారం ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న జస్టిస్ ఎన్వీ రమణకు వేద పండితులు, అర్చకులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. తదుపరి ఆయన భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో జస్టిస్ ఎన్వీ రమణకు అర్చక వేద పండితులు వేదాశీర్వచనం చేయించారు. ఆయనకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు ప్రసాదం, జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం పీఆర్వో శ్రీనివాసరావు, ఏఈఓ హరిదాస్, పర్యవేక్షకులు శివప్రసాద్, సీఐ ప్రసాద్ రావు పాల్గొన్నారు.



## పోరాడుదాం.. పొగబెడుదాం

'పది వేలు ఉన్న రైతుబంధును 15 వేలు చేసి ఇస్తానని చెప్పి మాట తప్పిన కాంగ్రెసోళ్లను ఏం చేద్దాం..? రైతుబంధు ఇవ్వకున్నా ఊకుందామా?.. ఉరికిద్దామా?' అని రైతులను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత ఏ ఒక్కటీ అమలు చేయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పోరాటాలతోనే పొగబెట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ఉన్న పథకాలను నిలిపేస్తూ.. కొత్త వాటిని కూడా అందించని కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో బొందబెట్టాలని సూచించారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నిరసన సదస్సుకు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పది వేల మంది స్వచ్ఛందంగా రైతు నిరసన సదస్సుకు తరలిరావడం చూస్తుంటే రేవంత్‌రెడ్డి ప్రభు త్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనేది స్పష్టమవుతున్నదని చెప్పారు. 'బతుకమ్మ చీరలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు' అంటూ నిప్పులు చెరిగారు. వరంగల్ డిక్లరేషన్‌ను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ అతిరథులతో హామీలు ఇప్పించి ఒక్కటైనా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. 'తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ.. చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినం' అని గుర్తుచేశారు.రుణమాఫీ పేరుతో రైతులను రేవంత్ పచ్చి మోసం చేశారని మండిపడ్డారు. మ్యానిఫెస్టోలో చెప్పినవి పది నెలలైనా అమలు చేయలేదని అడిగితే బేగం బజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క రైతు ముఖంలోనూ సంతోషం లేదని హరీశ్ ఆవేదన వ్యక్తంచేశారు. అసంపూర్తి రుణమాఫీ,రైతుబంధును బంద్ చేయ డం.. ధాన్యానికి రూ.500 బోనస్ అని చెప్పి.. సన్నాలకే అంటూ బోగస్ చేయడంతో రైతులు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని చెప్పారు. కరోనా కాలంలో నూ రైతుబంధు అందించి అన్నదాతలను కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నదని గుర్తుచేశారు.రాష్ట్ర వ్యాప్తం గా 11 విడతల్లో రూ.72,800 కోట్లను రైతుల ఖాతాల్లో రైతుబంధు పథకం ద్వారా జమ చేసినట్టు చెప్పారు. 'రుణమాఫీ అమలు చేస్తామని డెడ్‌లైన్ పెట్టారు.. కానీ పేపర్లలో హెడ్‌లైన్లు మారాయి.. రుణమాఫీ మాత్రం లైన్‌కు రాలేదు' అని ఘాటుగా విమర్శించారు. సాగునీరు, కరెంట్, ఎరువులకు ఎలాంటి కష్టాలు లేకుండా రైతులకు బీఆర్ఎస్ సర్కారు 9 ఏండ్లపాటు అండగా నిలిచిందని తెలిపారు.

# 70 ఏండ్లు పైబడిన అందరికీ ఆయుష్మాన్ భారత్

కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ఇక నుంచి 70 ఏండ్ల పైబడిన అందరికీ వర్తించనుంది. తొమ్మిదో ఆయుర్వేద దినోత్సవం, ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఢిల్లీలో వయో వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద 70 ఏండ్ల వయసు దాటిన అందరికీ ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ఉచిత వైద్యం అందనుంది. వయోవృద్ధులు ఉచిత చికిత్స పొందేందుకు వీలుగా 'ఆయుష్మాన్ వయ వందన కార్డు'లను అందించనున్నట్టు ప్రధాని మోదీ ప్రకటించారు. కాగా, ఈ పథకాన్ని ఢిల్లీ, బెంగాల్ ప్రభుత్వాలు రాజకీయ కారణాలతో అమలు చేయడం లేదని మోదీ ఆరోపించారు. ఇక్కడి వయో వృద్ధులను ఆయన క్షమాపణ కోరారు. మరో రూ.12,850 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు ప్రాజెక్టులను సైతం మోదీ ఆవిష్కరించారు. మధుమేహం, జీవక్రియకు సంబంధించిన రుగ్మతల చికిత్సలో ఆయుర్వేద వినియోగం కోసం





బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌ను, దేశవ్యాప్తంగా 11 ఎయిమ్స్ దవాఖానల్లో డ్రోన్ సేవలను సైతం మోదీ ప్రారంభించారు.

# మూసీ ప్రక్షాళనపై వెనక్కు తగ్గేదే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తనను కలిసేందుకు ఇబ్బందిగా ఉంటే మంత్రులు, అధికారులను కలిసి అభిప్రాయాలను చెప్పొచ్చని సూచించారు. మూసీ కోసం భూములిచ్చేవారిని వందశాతం సంతృప్తి పరిచేలా ప్యాకేజీలు ఇస్తామని హామీనిచ్చారు. అంతేతప్ప ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోమని భరోసానిచ్చారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం చేసుకోవచ్చు, కానీ పదేండ్లపాటు తీర్రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఎందుకు వ్యతిరేకిస్తోందో అర్థం కావటం లేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళన లాంటి మంచి పనులకు మీడియా సహకరించాలని కోరారు. ఆ నదీ పరివాహక ప్రాంతంలో వాడపల్లి నుంచి వికారాబాద్ దాకా అవసరమైతే తాను పాదయాత్ర చేపడతానని సీఎం తెలిపారు.బీఆర్ఎస్ హయాంలోని ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు తదితరాంశాలపై విచారణ కొనసాగుతోందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అయితే విచారణ సమయంలో కక్ష సాధింపు చర్యలుండబోవని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అంశంలో రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. పదేండ్ల కాలంలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని తమ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేసిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున్నే జీతాలేస్తున్నామని గుర్తు చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్‌పై బీఆర్ఎస్ కట్టుకథలు చెబుతోందని సీఎం ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు, కానీ జన్వాడ ఫామ్‌హౌస్‌లో సారాయి బుడ్లు బయటపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దావత్ అంటే లైసెన్సు లేని విదేశీ మద్యం బాటిళ్లా? క్యాసినో కాయిన్లా? అని ప్రశ్నించారు. ఏ తప్పూ చేయకపోతే కేటీఆర్ బావ మరిది రాజ్ పాకాల ఎందుకు పారిపోయారు? ముందస్తు బెయిల్‌కు ఎందుకు అప్లై చేశారని నిలదీశారు. గతంలో పోగేసుకున్న అక్రమ సంపాదనతో బీఆర్ఎస్ తన సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తమకు మంచే జరిగిందనీ, బీఆర్ఎస్ వల్ల హైడ్రాపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత నెలకొందనీ, అంతే తప్ప హైడ్రా వల్ల తెలంగాణలో ఆ రంగం పడిపోలేదని విశదీకరించారు.

గేమ్‌ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది%౫

%తాను ఫుట్‌బాల్ ప్లేయర్‌నంటూ సీఎం ఈ సందర్భంగా చెప్పుకొన్నారు. అందువల్ల ఆటను ఎలా మొదలెట్టాలో, ఎలా ముగించాలో తెలుసునని వ్యాఖ్యానించారు. సినిమాల్లో రాజమౌళి, రామ్‌గోపాల్ వర్మ%౫% ఇద్దరూ అగ్రశ్రేణి దర్శకులు, అయినా ఎవరి స్టైల్ వాళ్లదంటూ చెప్పుకొచ్చారు. అదే మాదిరిగా రాజకీయాల్లో కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది, తన స్టైల్ తనదని అన్నారు. రాజకీయాల్లో కేసీఆర్ పనైపోయిందని ఎద్దేవా చేశారు. పాలిటిక్స్‌లో ఆయన ఉనికే లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఇందుకోసం ఆయన తనయుణ్నే (కేటీఆర్) వాడుకున్నానని అన్నారు. భవిష్యత్‌లో కేటీఆర్‌కు కూడా రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తామనీ, అందుకోసం మాజీ మంత్రి హరీశ్‌ను వాడుకుంటామని తెలిపారు. ఆయన్ను (హరీశ్‌ను) ఎలా వాడుకోవాలో తమకు బాగా తెలుసునంటూ సెటైర్లు విసిరారు. రాజకీయంగా మిగతా వారితో పోలిస్తే తాను చాలా చిన్న వయస్కుడినని, ఇంకా తనకు ఎంతో భవిష్యత్తు ఉందని చెప్పారు. అయితే ముఖ్యమంత్రి కావాలన్న తన కోరిక నెరవేరిందని సీఎం సంతోషం వెలిబుచ్చారు. అంతకు మించిన పెద్ద కోరికలేవీ తనకు లేవన్నారు. ఏ విషయంలోనైనా అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోవాలని భావించటం లేదని తెలిపారు. అందరితోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తామని సీఎం ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.



## వైసీపీ హయాంలో ఆబ్కారీశాఖ అక్రమాలపై విచారణ : ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆబ్కారీశాఖలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టనున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విశాఖ ఆంధ్ర వర్సిటీలో ఎక్సైజ్ ల్యాబ్‌ను ఎంపీ భరత్‌తో కలిసి సందర్శించారు. అనంతరం విశాఖ జిల్లా పరిషత్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో మూడు వేల మద్యం దుకాణాలకు 90 వేల దరఖాస్తులు రాగా ప్రభుత్వానికి మద్యం లాటరీల ద్వారా రూ. 1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. మద్యం ధరల తగ్గింపుపై కమిటీ వేశామని, నాణ్యతపాటు తక్కువ ధరకు మద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. త్వరలో కొత్త మద్యం బ్రాండ్లు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ల్యాబ్‌లో 9 రకాల పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. గతంలో డిస్టిలరీ,తయారీ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వ్యవస్థను వైసీపీ నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరానికి కేంద్రం నుంచి రూ. 12 వేల కోట్లు తీసుకొచ్చామని అన్నారు.

# చంద్రబాబూ.. రైతుల ఉసురుపోసుకోవద్దు.. పంట ప్రీమియం చెల్లింపులపై వైసీపీ హితవు

పంట ప్రీమియం డబ్బులు రైతులే చెల్లించాలని కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై వైసీపీ మండిపడింది. అధికారంలోకి ఐదు నెలలు కావస్తున్నా సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.20వేల పెట్టుబడి సాయంలో ఒక్కపైసా కూడా అందించలేదని.. ఇప్పుడేమో పంట బీమా ప్రీమియం భారాన్ని రైతుల నెత్తినే మోపావని ఆగ్రహం వ్యక్తం చేసింది. రైతుల ఉసురు తీసుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు హితవు పలికింది. తమ ప్రభుత్వ హయాంలో రైతులపై పైసా భారం పడకుండా ఐదేళ్ల పాటు ఉచిత పంటల బీమా పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని వైసీపీ తన అధికారిక ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో తెలిపింది. నోటిఫై చేసిన ప్రతీ పంటకు సాగైన ప్రతీ ఎకరాకు యూనివర్సల్ కవరేజ్ కల్పిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో బీమా రక్షణ కల్పించామని చెప్పింది. తమ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రైతులపై పైసా భారం పడకుండా 5.52 కోట్ల ఎకరాలకు బీమా కవరేజ్ కల్పించామని.. 2.04 కోట్ల మంది రైతులకు బీమా రక్షణ కల్పించామని పేర్కొంది. తమ ప్రభుత్వ హయాంలో ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి సంబంధించి పరిహారాన్ని మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలో రైతుల ఖాతాలో జమ చేస్తూ వారికి అండగా నిలిచామని వైసీపీ తెలిపింది. 2014%-%19 మధ్య మీ ప్రభుత్వ హయాంలో 30.85 లక్షల మందికి రూ.3,411.20 కోట్ల పరిహారం చెల్లిస్తే.. తమ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 54.55 లక్షల మందికి రూ.7,802.08 కోట్ల బీమా పరిహారాన్ని నేరుగా వారి ఖాతాలకు జమ చేశామని చెప్పింది. రైతుల తరపున ఐదేళ్లలో రూ.3,022.26 కోట్ల ప్రీమియం మొత్తాన్ని మా ప్రభుత్వం బీమా కంపెనీలకు చెల్లించిందని తెలిపింది.





గతంలో బీమా చేయించుకున్న వారు సైతం పరిహారం కోసం అధికారులు, బీమా కంపెనీల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగేవారని వైసీపీ తెలిపింది. 2023%-%24 సీజన్‌లో రైతుల తరపున ప్రీమియం మొత్తం రూ.930 కోట్లు ఈ జూన్‌లో మీరు చెల్లించకుండా ఎగ్గొట్టడం వలన ఆ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులతో పాటు, భారీ వర్షాలు, తుపాన్‌ల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు రూ.1,385 కోట్ల పరిహారం అందకుండా పోయిందని చెప్పింది. ఇచ్చిన మాటకు మించి మూడు విడతల్లో ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం అందించి సాగు వేళ రైతులకు అండగా నిలిచామని పేర్కొంది. వైఎస్సార్ రైతు భరోసా కింద ఐదేళ్లలో 53.58 లక్షల మంది రైతులకు రూ.34,288.17 కోట్లు నేరుగా రైతుల ఖాతాలకు జమ చేసి వారికి వెన్నుదన్నుగా నిలిచామని వైసీపీ తెలిపింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా గ్రామ స్థాయిలో ఆర్బీకే వ్యవస్థను ఏర్పాటు చేసి, వాటి ద్వారా విత్తు నుంచి విక్రయం వరకు రైతులను చేయి పట్టి నడిపించామని పేర్కొంది. తొలిసారిగా ఈక్రాప్ ద్వారా సాగు చేసిన ప్రతి ఎకరాలో సాగైన ప్రతి పంటను నమోదు చేస్తూ, ఈ క్రాప్ ప్రామాణికంగా రైతు క్షేత్రం వద్ద వారు పండించిన పంట ఉత్పత్తులను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ వెన్నుదన్నుగా నిలిచామని చెప్పింది. ఈ క్రాప్ ప్రామాణికంగా పంట రుణాలు అందించడమే కాదు, పంటల బీమా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రాయితీ వంటి సంక్షేమ ఫలాలు అందించామని తెలిపింది. అధికారంలోకి వచ్చి 5 నెలలు కావస్తున్నా.. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ రైతుకు ఇస్తానన్న రూ.20 వేల పెట్టుబడి సాయంలో ఒక్క పైసా కూడా అందించలేదని వైసీపీ విమర్శించింది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో పెట్టుబడి కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారని. ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రూ.3%-%5 వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపింది. రైతులకు ఐదేళ్లుగా అన్ని విధాలుగా ఎంతగానో అండగా నిలిచిన ఉచిత పంటల బీమా పథకానికి ఇప్పుడు మంగళం పాడేశావని మండిపడింది. గతంలో మాదిరిగా ప్రీమియం భారాన్ని తిరిగి రైతుల నెత్తిన మోపావని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐదేళ్లుగా రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిన ఉచిత పంటల బీమా పథకాన్ని ఎత్తివేయడం రైతులకు నువ్వు చేస్తోన్న ఘోరమైన అన్యాయమని చంద్రబాబుపై వైసీపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలే పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతులపై పంటల బీమా ప్రీమియం భారం మోపడం భావ్యం కాదని హితవు పలికింది. రైతులను బాధపెట్టిన వారు బాగుపడినట్టుగా చరిత్రలో ఎక్కడా లేదని. వాళ్ల ఉసురుపోసుకోవద్దని సూచించింది.

# ఈ దీపావళి చారిత్రాత్మకం : ప్రధాని నరేంద్ర మోదీ

ఈ దీపావళి చారిత్రాత్మకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద లో రూ.12,850కోట్ల విలువైన పనులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధానిని కేంద్రమంత్రులు జేపీ నడ్డా, మన్సుఖ్ మాండవీయ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు దేశం ధన్‌తేరస్ పండుగ, ధన్వంతరి జయంతి వేడుకలు జరుపుకుంటుందన్నారు. ధన త్రయోదశి, భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సమయంలో ప్రజలంతా తమ ఇంటికి కావాల్సిన కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారన్నారు. దేశంలోని వ్యాపారవేత్తలకు నేను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ దీపావళి చారిత్రాత్మకమన్న ఆయన.. దాదాపు 500 ఏళ్ల తర్వాత మళ్లీ మరో అద్భుతమైన సందర్భం వచ్చిందన్నారు. అయోధ్యలోని రామ్‌లల్లా



జన్మస్థలంలో నిర్మించిన ఆలయంలోనూ వేలాది దీపాలను వెగిలించనున్నట్లు పేర్కొన్నారు. ఇదో అద్భుత వేడుకగా నిలువనుందన్నారు. 500 ఏళ్ల తర్వాత ఈసారి ఈ నిరీక్షణ ఫలించిందన్నారు. ప్రస్తుతం 150కి పైగా దేశాల్లో ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయుర్వేదం పట్ల ఆకర్షితులవు తున్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు.

## హిజ్‌బొల్లా కొత్త నేతగా షేక్ నయిమ్ కాస్సెమ్



లెబనాన్‌కు చెందిన మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా కొత్త నేతను ప్రకటించింది. షేక్ నయిమ్ కాస్సెమ్ ఆ సంస్థ కొత్త అధినేతగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల ఇజ్రాయిల్ జరిపిన దాడిలో హిజ్‌బొల్లా నేత హసన్ నస్రల్లా మృతిచెందిన విషయం తెలిసిందే. నస్రల్లాకు చాన్నాళ్లుగా కాస్సెమ్ డిప్యూటీగా చేశారు. హసన్ మృతి తర్వాత యాక్టింగ్ లీడర్‌గా కూడా చేశారు. హిజ్‌బొల్లాకు చెందిన సురా కౌన్సిల్ కాస్సెమ్‌ను నేతగా ఎన్నుకున్నది. సుమారు మూడు దశాబ్ధాల పాటు నస్రల్లాకు డిప్యూటీగా కాస్సెమ్ చేశారు. విజయం సాధించే వరకు నస్రల్లా పాలసీలతో పోరాడనున్నట్లు హిజ్‌బొల్లా కొత్త నేత తెలిపారు. మరో వైపు ఇజ్రాయిల్ నిర్వహించిన దాడిలో.. 60 మంది మృతిచెందారు. ఓ అయిదు అంతస్తుల భవనంపై అటాక్ జరిగింది. దాంట్లో నార్త్ గాజాకు చెందిన పాలస్తీనియన్లు ఉంటున్నారు. మృతిచెందిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు.



## మరో 100 విమానాలకు బాంబు బెదిరింపులు

విమానాలకు బాంబు బెదిరింపులు ఆగడం లేదు. మంగళవారం 100కు పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాలు, హొటళ్లకు బెదిరింపు ఈ-మెయిళ్లు పంపిన 35 ఏండ్ల వ్యక్తిని నాగ్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. టెర్రరిజంపై పుస్తకం రాయడమే కాక, 2021లో ఒక కేసులో అరెస్టయిన జగదీశ్ ఈ నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు.

## దీపోత్సవానికి ముస్తాబవుతున్న అయోధ్య.. 28 లక్షల దీపాలతో ప్రపంచ రికార్డుకు సిద్ధం



దీపావళి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం ముస్తాబవుతోంది. ఒకేసారి లక్షలాది దీపాలు వెలిగించి ప్రపంచ రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఏటా దీపావళి పర్వదినానికి ముందు రోజు అయోధ్యలోని సరయూ నదీ తీరంలో 'దీపోత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగానే గతేడాది ఏకంగా 25 లక్షల దీపాలు ఒకేసారి వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. అయితే ఈ ఏడాది 28 లక్షల దీపాలతో కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాలని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 30న జరిగే దీపోత్సవ్ వేడుకలకు అయోధ్యా నగరి ముస్తాబవుతోంది. సరయూ నదీ తీరంలో దీపోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 51 ఘాట్‌లలో ఒకేసారి 28 లక్షల దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 30 వేల మంది వాలంటీర్లు ఈ దీపోత్సవం కార్యక్రమంలో భాగం కానున్నారు. ఇక రామ మందిరం నిర్మాణం తర్వాత తొలి సారి జరుగుతున్న దీపావళి పండుగ కావడంతో ఈ దీపోత్సవాన్ని మరింత అద్భుతంగా నిర్వహించాలని యూపీ సర్కార్ భావిస్తోంది. ఇందులో భాగంగానే రామ మందిర సముదాయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. బుధవారం సాయంత్రం 6:30 గంటలకు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. సరయూ హారతి ఇస్తారు. అనంతరం నది ఒడ్డున దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తూ దీపాలను లెక్కించనున్నారు. ఈ దీపోత్సవానికి అన్ని శాఖల మంత్రులు, ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం లేజర్ షో ఏర్పాటు చేశారు.

## మహారాష్ట్రలో ముగిసిన నామినేషన్ల పర్వం



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం మంగళవారంతో ముగిసింది. అయితే 15 సీట్లలో పోటీ చేసే అభ్యర్థులపై పార్టీల్లో ఇంకా స్పష్టత కొరవడింది. అధికార బీజేపీ, శివసేన, ఎన్సీపీ (అజిత్ పవార్) వర్గంలో నాలుగు సీట్లకు ఇంకా అభ్యర్థులను ప్రకటించ లేదు. ఇక విపక్ష మహా వికాస్ అఘాడీలోని శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్) పార్టీలు 11 స్థానాల్లో అభ్యర్థుల ప్రకటనపై మల్లగుల్లాలు పడుతున్నాయి. ఇప్పటివరకు బీజేపీ 152, అజిత్ పవార్ ఎన్సీపీ 52, ఏక్ నాథ్ షిండే శివసేన 80 సీట్లలో అభ్యర్థులను రంగంలోకి దించింది. ఇందులో చిన్న పార్టీలకు చెందిన వారు కూడా ఉన్నారు. అలాగే ఎంవీఏలో కాంగ్రెస్ 103, ఉద్ధవ్ ఠాక్రే శివసేన 87, శరద్ పవార్ ఎన్సీపీ 87 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఇంకా 11 సీట్లకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అయితే వాటిలో కొన్ని సమాజ్ వాది పార్టీ లాంటి మిత్రపక్షాలకు కేటాయించవచ్చని ప్రచారం జరుగుతున్నది.

# ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్షాలపై పోలీసుల ప్రయోగం : సంజయ్ రౌత్





మహారాష్ట్రలోని అధికార మహాయుతి ప్రభుత్వంపై ప్రతిపక్షాలపై పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగిస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ ఆరోపించారు. డీజీపీ రష్మీ శుక్లాను ఆ పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన మహా వికాస్ అఘాడి (%వీఎా%) కూటమి అభ్యర్థులపై దాడులకు పాల్పడుతోందని.. ఎన్నికల్లో ఓటమి భయంతోనే పోలీసుతో ఒత్తిడి పెంచుతుందని మండిపడ్డారు. శివసేన యూబీటీ అభ్యర్థి అద్వయ్ హిరాయ్ పాటిల్‌పై శివసేన మంత్రి దాదాజీ బూసే గూండాలు నాసిక్‌లోని మాలెగావ్ ఔటర్ నియోజకవర్గంలో దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. పోలీసులు దాడి చేసిన వారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఇది మాలేగావ్‌కి మాత్రమే పరిమితం కాదన్నారు. డీజీపీ రష్మీ శుక్లాను ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేయడానికి కారణం అదేనన్నారు. ఇదిలా ఉండగా.. సీట్ల సర్దుబాటుపై ఆయన స్పందిస్తూ.. మిత్రపక్షాల భిన్నవాదనల మధ్య మిరాజ్, షోలాపూర్ సౌత్ స్థానాల్లో శివసేన (యూబీటీ) పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని పార్టీతో పాటు ఎంవీఏలో కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్) ఉన్నాయన్నారు. శివసేన పార్టీ నిలబెట్టిన స్థానాల్లోనూ సమాజ్‌వాదీ పార్టీ నామినేషన్లు దాఖలు చేసిందన్నారు. రాయ్ గఢ్‌లో పెసెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి రెండు మూడు సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవం బర్ 20న ఒకే విడుతలో ఎన్నికలు నిర్వహించనున్నారు.



## చెన్నపట్నలో గెలిస్తే డీకేనే సీఎం!
## కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ 'కౌన్ బనేగా సీఎం' చర్చ

కర్ణాటక కాంగ్రెస్‌లో మళ్లీ ముఖ్యమంత్రి పదవిపై కుర్చీలాట మొదలయ్యింది. ఉప ముఖ్యమంత్రి, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేసేలా అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆయన వర్గీయులు, ఒక్కలిగ సామాజకవర్గ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం వచ్చే నెల 13న జరగనున్న చెన్నపట్న అసెంబ్లీ నియోజవర్గ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. కుమారస్వామి రాజీనామాతో ఖాళీ అయిన చెన్నపట్న నియోజకవర్గం డీకే శివకుమార్ సొంత జిల్లా అయిన రామనగరలో ఉంది. 2009 నుంచి కాంగ్రెస్ ఇక్కడ ఒక్కసారీ గెలవలేదు. జేడీఎస్‌కు, దేవెగౌడ కుటుంబానికి ఇది పట్టున్న ప్రాంతం. ఉప ఎన్నికలో జేడీఎస్ తరపున, బీజేపీ మద్దతుతో కుమారస్వామి కుమారుడు నిఖిల్ పోటీ చేస్తున్నారు. దీంతో ఈ ఉప ఎన్నిక కర్ణాటక రాజకీయాల్లో కీలకంగా మారింది. ఐదుసార్లు ఇక్కడి నుంచి గెలిచిన సీపీ యోగేశ్వరను కాంగ్రెస్ బరిలో నిలిపింది. ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే సీఎం పదవికి చేరువ కావొచ్చని డీకే శివకుమార్ భావిస్తున్నారు. అందుకే 'నేను అభ్యర్థిని అనుకొని ఓటు వేయండి' అంటూ ఆయన చెన్నపట్న ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డీకే వర్గీయులు కూడా చెన్నపట్నలో గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. 'ఈ ఎన్నిక డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యేలా చేస్తుంది. ఉప ఎన్నిక ఫలితం డీకే శివకుమార్ నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది.' అంటూ డీకే వర్గీయుడు, ఎమ్మెల్యే శివలింగె గౌడ ప్రచారం చేస్తున్నారు.



## కేరళ సీఎంకు తప్పిన ప్రమాదం.. కాన్వాయ్‌లోని వాహనాలు ఒకదానికొకటి ఢీ..

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆయన కాన్వాయ్‌లోని పలు వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటన తిరువనంతపురం లో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రమాదంలో సీఎం సహా సిబ్బందికి ఎలాంటి గాయాలూ కాలేదు. వాహనాలకు మాత్రం స్వల్ప నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. సీఎం విజయన్ సోమవారం సాయంత్రం కొట్టాయం సందర్శనకు వెళ్లి తిరిగి రాజధానికి వస్తున్న సమయంలో వామనాపురం వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళ సడెన్‌గా రైట్ తీసుకోబోతుండగా.. అప్రమత్తమైన కాన్వాయ్‌లోని ముందు వెళ్తున్న పైలట్ వాహనం అకస్మాత్తుగా ఆగిపోయింది. దీంతో వెనుక ఉన్న సీఎం కారు, అంబులెన్స్ సహా ఆరు ఎస్కార్ట్ వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో సీఎం వాహనానికి స్వల్పంగా నష్టం వాటిల్లినట్లు సమాచారం. అయితే, అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో సీఎం, ఇతర సిబ్బందికి ఎలాంటి గాయాలూ కాలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



## ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ దాడి.. 55 మంది పాలస్తీనియన్లు మృతి

ఇజ్రాయెల్ - హమాస్ మధ్య యుద్ధం కారణంగా పశ్చిమాసియా అట్టుడుకుతోంది. గాజా నగరంపై ఇజ్రాయెల్ దళాలు వరుస దాడులను కొనసాగిస్తున్నాయి. తాజాగా ఉత్తర గాజా పట్టణంలోని బీట్ లాహియాలో గల నివాస భవనంపై ఐడీఎఫ్ జరిపిన దాడిలో 55 మంది పాలస్తీనియన్లు మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు. ఈ విషయాన్ని పాలస్తీనా సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ తెలిపింది. అనేక మంది బాధితులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు భావిస్తున్నారు. మరణించిన వారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు స్థానిక మీడియా నివేదించింది. అయితే, ఈ దాడిపై ఇజ్రాయెల్ ఇంకా స్పందించలేదు. రెండు రోజుల కిందట కూడా బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఆ దాడుల్లో 35 మంది మృతి చెందారు. దీంతో పాటు ఓ ఇంటిపై జరిగిన దాడిలో మరో 10 మంది మృతి చెందగా.. అనేక మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ దాడులతో జబాలియా, బీట్ లాహియా, బీట్ హనౌన్ ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలు అల్లాడుతున్నారని పాలస్తీనియన్ సివిల్ ఎమర్జెన్సీ సర్వీస్ తెలిపింది. ఆహారం, వైద్య సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొంది.

## డోనాల్డ్ ట్రంప్‌దే విక్టరీ.. అంచనా వేసిన ప్రఖ్యాత ఆర్థికవేత్త

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఈసారి రిపబ్లికన్ పార్టీ నేత డోనాల్డ్ ట్రంప్ విజయం సాధిస్తారని ప్రఖ్యాత ఆర్థికవేత్త క్రిస్టోఫర్ బరార్డ్ తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఆర్థికవేత్తగా క్రిస్టోఫర్‌కు పేరున్నది. నవంబర్ 5వ తేదీన జరిగే దేశాధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విక్టరీ కొట్టనున్నట్లు ఆయన అంచనా వేశారు. బెట్టింగ్ మార్కెట్లు, ఎన్నికల సరళి, ఎలక్షన్ మాడ్యులర్స్ అంచనాలు, ఫైనాన్షియల్ మార్కెట్ల ఆధారంగా ట్రంప్ పార్టీ క్లీన్ స్వీప్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి..

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 29)**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులకు ఆదేశించారు. మంగళవారం వివిధ జిల్లాల నుంచి పలువురు మంత్రులతో కలిసి హైదరాబాద్ లోని సెక్రటేరియట్ నుంచి జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి సర్వే పై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సమగ్ర సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వే కు సంబంధించి విధివిధానాలను అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోవు ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు సంబంధించి ఇప్పటికే జిల్లాకు ఐదుగురు చొప్పున అధికారులతో 240 మంది అధికారులకు హైదరాబాదులోని ఎం సి ఆర్ హెచ్ ఆర్ డిలో శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులకు శిక్షణలు నిర్వహించా లన్నారు. సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన కుటుంబాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, నమోదు చేసే వివరాలు ఖచ్చితత్వంతో సమయానుసారంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఎన్యుమరేటరు 150 నుంచి 175 కుటుంబాల సర్వేను నిర్వహించాలన్నారు. సూపర్వైజర్లందరూ ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వేలోని 10 శాతం సర్వే వివరాలను ర్యాండం గా పరిశీలించాలన్నారు. ఈ సూపర్వైజర్లందరూ ఎన్యుమరేటర్ల సర్వే తీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వేకు సంబంధించి జిల్లాలోని స్థానిక సంస్థల లేదా రెవెన్యూ అదనపు కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ప్రణాళిక శాఖకు అందజేయాలన్నారు. సర్వే కోసమై ప్రజలంతా వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పట్టా పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అంతకముందు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను, అధికారులను ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి సర్వేను నిర్వహించాలన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, సీతక్కలు మాట్లాడుతూ, సమగ్ర సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ కుటుంబ సర్వేను ఎలాంటి తప్పులు, లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో సమగ్ర సామాజిక, ఆర్థిక కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి జిల్లాలో ఈ సర్వే ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. రేపు (బుధవారం)కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అధికారులకు శిక్షణ నిర్వహిస్తామని, అనంతరం మండల స్థాయి అధికారులకు శిక్షణను ఇవ్వాలని తెలిపారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ప్రభుత్వము అందజేసిన స్టిక్కర్లను అతికించాలని సూచించారు. సర్వేను నిర్వహించడమే కాకుండా, సర్వే వివరాల డాటాను నమోదు చేయునప్పుడు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 29)**

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం సాయంత్రం జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలోని జైళ్ళలో వివిధ కేసుల్లో శిక్షణ అనుభవిస్తూ, బెయిల్ పొందడానికి అర్హత ఉన్నప్పటికీ, బెయిల్ కు సంబంధించిన పూచీకత్తు చెల్లించే ఆర్థిక స్తోమత లేని ఖైదీల కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సెక్రటరీ జి.రాధిక, డిఎస్పి గంగారెడ్డి, జిల్లా జైలు సూపరిండెంట్ సిహెచ్ చిరంజీవి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా అబ్దుల్ హమీద్ తన ఛాంబర్ లో బాధ్యతలు,,

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,,**

మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా అబ్దుల్ హమీద్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాలో హైదరాబాద్ లోని ఎలక్షన్ సిఈఓ కార్యాలయంలో పనిచేసి బదిలీపై జిల్లాకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పై పూర్తిగా అవగాహన తెచ్చుకొని జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు సమర్థవంతంగా అందేలా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇక్కడ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాకు బదిలీ పైన వెళ్ళారు.



## ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిని సన్మానించిన ఏఎంసీ చైర్మన్

**ఎండపల్లి అక్టోబర్ 29( ప్రజా తీర్పు ప్రతినిధి)**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్( ఐఎంఏ ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆదివారం కోఠి లోని ఐఎంఏ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన డా. డి. గురువారెడ్డి ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఎండపల్లిలో ధన్వంతరి జయంతి వేడుకలు

**ఎండపల్లి, అక్టోబర్ 29( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సామాజిక వర్గ కులదైవమైన ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ ధన్వంతరి భగవానుడు ఆయుర్వేద ఔషధం యొక్క దేవుడని, ఆయన తన చేతిపై అమృత కలశం తో పాటు ఆయుర్వేద గ్రంథంతో ఉద్భవించాడని పేర్కొన్నారు. మన పురాణాలు, వేదాలు ధన్వంతరిని దేవతల వైద్యుడిగా వర్ణించారని అన్నారు. ధన్వంతరి జయంతిని జాతీయ ఆయుర్వేద దినోత్సవం గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తిరుపతి, రవి, ప్రశాంత్ ,రాజేందర్,రవి, కిరణ్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు జాప్యంలో కుట్ర

## భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 29)**



కరీంనగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎమ్మెల్యేలు అట్టహాసంగా ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క గింజ వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయకపోవడంలో కుట్ర దాగి ఉందని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు. రైతులు అడ్డికి పావు సేరు వ్యాపారులకు అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదని ఈ సందర్భంగా విమర్శించారు. జిల్లాలో కోతల సీజన్ మొదలై నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం కొనకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని రైతులు ఏం చేయాలో అర్థంకాక వర్షం వస్తుందా వడ్లు తడుస్తాయా అనే భయంతో మిల్లర్లకు వారు చెప్పిన ధరకే అమ్ముకోవడంతో క్వింటాలుకు దాదాపు 500 నుంచి 600 రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటుందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మిల్లులను అలాట్మెంట్ చేయడం ద్వారా కొనుగోలు ప్రారంభించాలని ప్రవీణ్ రావు డిమాండ్ చేశారు. సన్న వడ్ల విషయంలో ప్రభుత్వం 500 బోనస్ ఇస్తా అన్నప్పటికీ ఎటువంటి విధివిధానాలు ఖరారు చేయకపోవడంతో రైతులు సన్న వడ్లను ధర వచ్చిన కాడికి అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. వెంటనే సన్న రకాల వడ్లను కొనుగోలు చేసే విధివిధానాలను రూపొందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికలతో పాటు తెలంగాణ ఒరిస్సాలో శాసనసభకు ఎన్నికల జరిగినవని, ఒరిస్సా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూడా 500 బోనస్ ఇస్తామని చెప్పి గత సీజన్ నుండే సన్నా దొడ్డు రకాల వడ్లను 3100 రూపాయలు ఇచ్చి రైతుల దగ్గర నుండి కొనుగోలు చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం కొనుగోలు చేయడంలో తాత్సారం చేయడంతో పాటు 500 బోనస్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా అధికారులు వెంటనే చర్య తీసుకొని ధాన్యం కొనుగోలుకు మిల్లులను అలాట్మెంట్ చేయడం ద్వారా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వచ్చిన వడ్ల తోటి కొనుగోలు కేంద్రాలు నిండిపోయినట్టు తెలిపారు. రైతులు ఇక ముందు కోతలు కోసేవారికి కొనుగోలు కేంద్రాల్లో స్థలం లేక ఎక్కడ పోయాలో అర్థం కాని పరిస్థితిలో రోడ్లపై వడ్లను ఆరపోస్తున్నారు ఈ విషయం ప్రభుత్వానికి కనబడటం లేదా అని అన్నారు.




## విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిన నారాయణ పాఠశాలల యాజమాన్యం

**కూకట్ పల్లి, అక్టోబర్ 29(ప్రజాతీర్పు)**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కూకట్పల్లి జోన్ నారాయణ పాఠశాలల యాజమాన్యం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కే.పీ, లింగంపల్లి, బీరంగూడ, కె.పి, మదీనగూడ, ఎన్.పీ.ఎస్, ఈ.వి.ఎన్ శాఖలు పాల్గొన్నాయి. ఆట పోటీలలో విద్యార్థులు పోటీపడి వివిధ రకాల ఆట పోటీలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల కూకట్పల్లి జోన్ ఏ.జీ.ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగానే కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీ.జీ.ఎం గోపాల్ రెడ్డి, ఆర్.ఐ లు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ ఏ.వో లు, పి.ఈ.టి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 29**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కార్యాలయంలో మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం అనంతరం మహిళా శక్తి కుట్టు మిషన్ కేంద్రం ప్రాంగణంలో మొక్కను నాటారు. పాయం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి మహిళల సాధికత కోసం ఆర్థికంగా మెరుగు పడేవిధంగా అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టి మహిళా శక్తి పథకం పేరుతోనే అనేక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయని 13 నుంచి 14 మహిళా సంఘాలకు 1 కోటి 53 లక్షల 50 వేల రూపాయలు చెక్కును ఈరోజు మీకు అందజేశామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలను అందజేసిందని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని అందిస్తుందని గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇల్లు ఇలా అనేక పథకాలు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, మహిళా శక్తి కుట్టు మిషన్ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తుమ్మల మోహన్ కుమార్ జన్మదిన వేడుకలు


**కూకట్పల్లి, అక్టోబర్ 29(ప్రజాతీర్పు)**

మన కూకట్పల్లి నియోజకవర్గం చెందిన ప్రజా సేవకుడు, ప్రజా నాయకుడు తుమ్మల మోహన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కూకట్పల్లిలో ఉన్న బాలవికాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ డిజేబుల్ చిల్డ్రన్స్ లో వారికి నోట్ బుక్స్, పెన్స్, బిస్కెట్లు పంచడం జరిగింది.



# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

## ఎక్సైజ్ ఎస్ఐ కి వినతి పత్రం అందించిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 29**

సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన భద్రాచలం ఎక్సైజ్ ఎస్ ఐ కి ఎమ్మార్పీ రేటును అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్ షాప్ సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ భద్రాచలం ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని వైన్ షాపుల గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పోడుస్తూ వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని అన్నారు సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ బీర్ బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారు మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీ నాలి వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందని అన్నారు భద్రాచలం ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న అన్ని మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అక్కడ 1/ 70 యాక్ట్ ,పీసా చట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్టు షాపుల ద్వారా నిరక్షరాశులయిన అమాయక గిరిజనులను ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని అన్నారు మారుమూల గ్రామాలలో సైతం అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం దొరకడం వలన గ్రామ ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో గొడవలకు దారి తీస్తా ఉన్నారని అన్నారు ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాచలం ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామని, అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ ,నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, భద్రాచలం మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య కిషన్ నాయక్, రమేష్ నాయక్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఇద్దరు అధికారులు...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 29**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏవో ఖలీలు, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డిఎస్పి వై.రమేష్ పట్టుకున్నారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న49మంది సిబ్బంది వేతనం బిల్లు చెల్లించేందుకు 15 లక్షలు రూపాయలు లంచం డిమాండ్ చేయగా, 7 లక్షలు ఒప్పందం చేసుకొని, మొదటి విడతగా 3 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు






# ఉచిత అయుర్వేద మెగా మెడికల్ క్యాంప్ మందుల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 29**

కొత్తగూడెం పట్టణంలో శ్రీ భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా శ్రీ వేంకట రమణ ఆయుర్వేదిక్ హస్పిటిల్ నందు ఓల్డ్ బస్ డిపో రోడ్-హనుమాన్ టెంపుల్ దెగ్గర) ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ క్యాంపు నందు సైయాటికా, స్పాండిలైటిస్, మోకాళ్ళ అరుగుదల, 4.15 డిస్క్ ప్రాల్ల కు, నడుమునొప్పి, మెడ ఎముకల అరుగుదల, కీళ్ళ నొప్పులుకు ఉదయం 9 గంటల నుండి మధ్య హనం 4 గంటల వరకు 550 ఉంట షకను ఉచితంగా పరీక్షింది ఉచితంగా మందులు పంపిని చేశారు. ఫ్రీ క్యాంప్ కి ముఖ్య అతిదులంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ డిఎస్పి రెహమాన్ వన్ టౌన్ సిఐ కరుణాకర్ టూ టౌన్ సిఐ రమేష్ కుమార్ 3 టౌన్ సిఐ శివప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ నరేష పాల్గోని రోగులకి ఉచితంగా మందులును పంపిని చేశారు. డా. యు. రమేష్ బాబు ఎండి డా. రామివిటి. మానస ఎమ్మెస్ వారు ఫ్రీ క్యాంప్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుర్వేదం చాలా గొప్ప వైద్యం - అన్ని వ్యాదులకు అతి త్వరగా పనిచేసే విధంగా మందులు తయారు చేయడం చాల గొప్ప విషయం, ఆయుర్వేదంలో దీర్ఘకాలిక వ్యాధియైన కీకంతం, నడుము నాపి,ఓస్క్ ప్రాల్లమ్స్ కి చాలా త్వరగా ఉపశమనం దొరుకుతుంద అని చెప్పారు. ఈ ఫ్రీ క్యాంప్ న్ను చాల ఎక్కువ సంఖ్యత ఉపయోగించు కున్నందుకు పేషంటుకు - వచ్చిన పెద్దలకు మీది పేరున ధన్యావాదులు తెలియజేసిన ఆయుర్వేద క్యాంపు నిర్వహకులు.



# కేఓసి టిప్పర్ డ్రైవర్ల చర్చలు సఫలం

## కుదిరినవేతన ఒప్పందం-టీయుసిఐ

## 550,కి రోజు మస్టర్ కి 60, రూపాయల పెరుగుదల

## డ్రైవర్ జీతం పెరిగిన దానితోటి 610 రూ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 29**

ఇల్లందు, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి నుంచి టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతన ఒప్పందం జరిగింది. వేతన ఒప్పందంపై ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చర్చలు జరిగాయి ఈ చర్చలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, టిప్పర్ అసోసియేషన్ యాజమాన్యంతో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో కార్మికుల వేతనాలు, 550, రూపాయలు ఉండగా 60 రూపాయలు పెంచి 610, రూపాయలు డ్రైవరు రోజు జీతంకు ఒప్పందం కుదిరింది,బేటాలు ట్రిప్ మాములు షెడ్డు బేటా, కలిపి రోజు జీతం మీద ఇప్పుడు అదనంగా మాస్టర్ కు అన్నీ కలిపి 110 రూపాయలు పెరిగినాయి, గతంలో ఎన్నటి లేని విధంగా కేఓసిలో ఈసారి జీతం పెరుగుదల కానివ్వండి ఇతర ఆలయన్స్ కానివ్వండి సమ్మెలు లేకుండా పలుదపాలు చర్చలు లేకుండా మొదటి దశ చర్చల్లోనే ఈ ఒప్పందం మంచి ఒప్పందమని డ్రైవర్లు అభిప్రాయం పనిచేశారు. ఈ చర్చలలో టిప్పర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కో సురేందర్, అధ్యక్షులు, ఎన్ నరసింహారావు, బాడీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మౌలానా కార్యదర్శి వెంకట్, బాలకృష్ణ రవి మోహన్ యూనియన్ ప్రతినిధులు టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా నాయకులు రేస్ బోస్ వేముల గురునాథం, డ్రైవర్ యూనియన్ నాయకులు మధార్, చింటూ వీరభద్రం రాజేష్, రాజా, ఈసం చంటి, తదితర డ్రైవర్లు పాల్గొన్నారు






# ప్రభుత్వం మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుంది.....

## ఎంపి. గోడం నగేష్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 29)**

మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ అన్నారు. మంగళవారం, పెంబి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ విశాఖ ద్వారా 1 కోటి 56 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మరియు స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం**

గోడం నగేష్ మాట్లాడుతూ, "ఆరోగ్యం మహాభాగ్యమని" అనుకుని, మారుమూల గ్రామాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం ప్రారంభించబోతున్నామని తెలిపారు.నూతనంగా ఏర్ప డిన పెంబి మండలంలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామ ని వివరించారు.

**ఖానాపూర్ శాసనసభ్యులు:**

నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.మండల కేంద్రంలో అధునాతన వైద్య సదుపాయాలు కల్పించబడుతున్నాయని, పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గ్రామస్తులు ముఖ్య అతిథులకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్, డీఈఓ రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ నర్సయ్య, ఎంపీడీవో రమాకాంత్, అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు జిల్లా, మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం,,

## జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి,,

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి ట్రైనర్ లకు ఇంటింటి కుటుంబ సర్వే గురించి శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా మాస్టర్ ట్రైనర్ లచే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సర్వేలోని ప్రశ్నలు సమాధానాల గురించి ఇతరత్రా పూర్తి విషయాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు నియోజకవర్గానికి ఒకరు చొప్పున మాస్టర్ ట్రైనర్ ని కేటాయించడం జరిగిందని, 150



కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఎన్యూమరేటర్ బ్లాక్ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా ఎంపిక చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదికారులకు దిశానిర్దేశం చేశారు.

# 2,50,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి( ఎల్ ఓ సి) అందజేత

**కూకట్పల్లి, అక్టోబర్ 29 (ప్రజాతీర్పు)**

శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పోల మనస్విని శంకర్ వయస్సు 20 సంవత్సరాలు, తకాయసు ఆర్థరైటిస్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి తండ్రి శంకర్ కూకట్పల్లి లోని జి వి ఆర్ కార్యాలయం లో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది..వారికి 2,50,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది. ఆ ఎల్ ఓ సి లెటర్ ను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు ( జి వి ఆర్) చేతుల మీదుగా మనస్విని తల్లిదండ్రులు శకుంతల, శంకర్ కు అందజేయడం జరిగింది...ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జగదీశ్వర్ గౌడ్ జి వి ఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు....

# కష్టపడి చదవాలి.. అనుకున్న లక్ష్యం సాధించాలి



## గంగులను పరామర్శించిన మంత్రి పొన్నం

( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 29)

మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల నర్సమ్మ ఇటీవల అన్యారోగ్యంతో మృతి చెందడంతో ఈరోజు మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ ,మేడిపల్లి సత్యంలు వారి నివాసానికి వెళ్లి గంగులనర్సమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటీవ్ ఎందుకు వస్తుంది

### – డా. సత్యం శ్రీరంగం.

కూకట్పల్లి, అక్టోబర్ 29(ప్రజాతీర్పు)



" కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంది.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం." జన్వాడ ఫామ్ హౌస్ రెయిడ్ పై మాజీ ఐటీశాఖ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ రోజు గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ గారు మీ ఎమ్మెల్యేలేమో జన్వాడ ఫార్మ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేసారు. మీరేమో గృహ ప్రవేశం జరిగిందన్నారు. ఈ రెండింటిలో ఏది నిజం అని ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో ఇదే డ్రగ్స్ ఆరోపణ మీద ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని డ్రగ్స్ మాఫియాతో కుమ్మక్కై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి ఆ కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ని నియంత్రిస్తుంటే కెటిఆర్ అండ్ టీం దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బిఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫార్మ్ హౌస్ రెయిడ్ లో దొరికిన కెటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను ఎంక్వయిరీ చేయాలనీ కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పుఒప్పుయిపోతుంది అంటే పొరపాటని అన్నారు. కెటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. నిన్న కూకట్ పల్లి ఎమ్మెల్యేగారు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కండి అన్నారు. ఆ మాట అనే నైతికత మీకుందా ఆ మాట మీ నోట ఎలా వచ్చింది గతంలో ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేసారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేల్ని పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.

## బాలికపై అత్యాచారం ముగ్గురు యువకుల అరెస్ట్

( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 29 )

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలో 17 సంవత్సరాల అమ్మాయిపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డ దారుణ సంఘటన జరిగింది. హుస్నాబాద్ పట్టణానికి చెందిన యువకులు బోనాల శేఖర్, మల్యాల ప్రభాస్ , గుర్రం భరత్ ఎవరూ లేని సమయం చూసి అమ్మాయిని పాఠశాల తరగతి గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన పై సోమవారం రాత్రి బాధితురాలి తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే ఫోక్సో కేసు నమోదు చేశారు. అమ్మాయిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. దర్యాప్తు ముమ్మరం చేసి అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు నిందితులను మంగళవారం అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు హుస్నాబాద్ ఏసీపి సతీష్ తెలిపారు.

## ముంబయిలో డ్రోన్లపై నిషేదం

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేశ వాణిజ్య రాజధాని ముంబయి మహా నగరంలో పోలీసులు వాయుమార్గంలో వివిధ రకాల ఆంక్షలు విధించారు. ప్రధానంగా డ్రోన్లు, పారా గ్లైడర్లు, రిమోట్ కంట్రోల్‌తో నడిచే మైక్రోలైట్ ఎయిర్ క్రాఫ్టులు, హాట్ ఎయిర్‌బెలూన్లు ఎగురవేయడాన్ని పూర్తిగా నిషేదించారు. ఈ నెల 31 నుంచి నవంబరు 29వ తేదీ వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని సంబంధిత అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉగ్రవాదులు దాడులకు పాల్పడే ముప్పు పొంచివున్న కారణంగానే ఈ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. వివిఐపిలను లక్ష్యంగా చేసుకునేందుకు కానీ, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేసేలా దాడులకు తెగించేందుకు కానీ, లేదా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసేందుకు కానీ ఉగ్రవాదులు, సంఘ విద్రోహ శక్తులు ఇలాంటి వాయు మార్గ పరికరాలను ఉపయోగించే ప్రమాదం ఉన్నందునే వీటిని నిషేదించినట్లు తెలిపారు. ఆంక్షలను ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.



### ఆత్మనూనతా భావం విడనాడాలి

### తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయవద్దు

### జ్యోతిబాపూలే పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 29)



విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. చదువులో మీ సత్తాను నిరూపించుకొని గర్వంగా ముందుకెళ్లాలన్నారు.మంగళవారం రాత్రి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో స్పోర్ట్స్ మీట్లో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు మంత్రి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు మానకొండూరు చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బాలికలకు చదువుకునే హక్కు ఉందని విద్యా విషయంలో నామోషిగా ఫీల్ కావద్దని సూచించారు. రాబోయే కాలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. గత ఐదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లాల స్పోర్ట్స్ మీట్‌ను అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. 500 మందికి పైగా విద్యార్థులు 14, 19 కేటగిరీల క్రీడా పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో కంటే మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల్లో అనేక విప్లమాత్మక మార్పులు తమ ప్రభుత్వం తీసుకొచ్చిందని వెల్లడించారు. అనేక వసతులను తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకుంటూ విద్యార్థులు దేశానికి రాష్ట్రానికి విద్యలో మంచి పేరు తీసుకొచ్చేలా ముందుకెళ్లాలని సూచించారు. రోజురోజుకు వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. రాబోయే రోజుల్లో బాగా చదువుకొని విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రత్యేకమైన కేటగిరీల వారీగా ఎంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సీట్ సాధించి కోటి రూపాయల జీతం తీసుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జ్యోతిబాపూలే గురుకులాలలో సోలార్ ప్యూరిఫైయర్ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కష్టపడండి అనుకున్న లక్ష్యాన్ని సాధించండి ఆనందంగా జీవితాన్ని గడపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. గురుకులాలకు సంబంధించిన అద్దె 50 శాతం యజమానులకు అందించినట్లు వెల్లడించారు. అన్ని వసతులు కల్పిస్తే మిగతా 50 శాతం చెల్లిస్తామని స్పష్టం చేశారు. మానకొండూరు చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం మాటాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు కఠోరంగా శ్రమించాలని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలిపారు. ఆ దిశగా క్రమ శిక్షణతో శ్రమిస్తూ ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని సూచించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి తిమ్మాపూర్ పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా విద్యార్థులు పేరు తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంత్రితో పాటు ఎమ్మెల్యేలు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



## దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

### మహిమాన్విత దివ్య క్షేత్రంలో అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 29)

భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకల కోసం కరీంనగర్లోని శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులకు విద్యాలక్ష్మిగా , ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా , సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష హంపి జగద్గురు శంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఆలయనిర్వాకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారం రోజు నుండి దీపావళి మహోత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణేలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వ తేదీ ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, 31 గురువారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి, నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం లక్ష్మీ కుబేర హోమము, పూర్ణాహుతి , తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగను ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నాడు నరక చతుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యదినంగా జరుపుకుంటున్నామని, ఈ రోజున శ్రీ మహాలక్ష్మి పూజ జరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని, సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారికి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## కందుకూరు మండలంలో ఏర్పాటు అయ్యే స్కిల్ యూనివర్సిటీ డిజైన్ రెడీ.

### ఏర్పాట్లపై KLR చర్చ – నవంబర్ 6న పనులు ప్రారంభం

మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...

కందుకూరు మండలం మీరా?న్ పేటలో ఆధునిక – సాంకేతిక హంగులతో నిర్మాణం అయ్యే స్కిల్ యూనివర్సిటీ రోడ్ మ్యాప్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.త్వరలో (నవంబర్ 6) పనుల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ పెద్దలు, నిర్మాణానికి విరాళం ఇచ్చిన కార్పొరేట్ దిగ్గజాలు వస్తారని KLR చెప్పారు. స్కిల్ యూనివర్సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఒకేసారి 6వేల మందికి శిక్షణ ఇచ్చే వసతి ప్రాంగణం డిజైన్ రూపొందించినట్లు కిచ్చెన్న తెలిపారు. శిక్షణతోపాటు ఇక్కడే ఉపాధి కల్పిస్తామని KLR తెలిపారు.ఫోర్త్ సిటీ రాకతో వేలాది మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని స్థానిక యువకులు, నిరుద్యోగులు స్కిల్ యూనివర్సిటీని వినియోగించుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు. దాదాపు 57 ఎకరాల్లో సువిశాల విశ్వవిద్యాలయం, మెట్రో సౌకర్యం, KLR నుంచి పెద్ద రోడ్ల నిర్మాణం చేసి అన్ని సౌలతులు కల్పించేందుకు రేవంత్ రెడ్డి గారి సర్కారు ప్రణాళిక చేసిందన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారనుందని మరోసారి %ఖూ=% గుర్తు చేశారు. ఈ సమీక్షలో ప్రజాప్రతినిధులు, నాయకులతో ఏర్పాట్లపై చర్చించారు.



# దీపావళికి దగదగలేవి..?

దీపావళి పండుగ వేళ చాలామంది బంగారం కొంటూంటారు. ఇంకా చెప్పాలంటే మన దేశంలో ఇదో సంప్రదాయం.. అంతకుమించి ఓ సెంటిమెంట్. అవును.. ఈ పండక్కి పుత్తడి కొంటే లక్ష్మీ కటాక్షం దక్కినట్టేనని ఎంతోమంది నమ్మకం మరి. అయితే ఒకప్పటితో పోల్చితే ప్రస్తుతం మార్కెట్‌లో ఎన్నో రకాల మోసాలు జరుగుతున్నాయి. అమాయక కొనుగోలుదారులకు తక్కువ క్యారెట్ బంగారం అప్పజెప్పి ఎక్కువ సొమ్ము దండుకుంటున్న సంఘటనల్ని చూస్తూనే ఉన్నాం. అందుకే బంగారం నాణ్యతను తెలియజేసే ఎన్నో ప్రమాణాలను తీసుకొచ్చారు. అందులో ప్రధానమైనదే గోల్డ్ హాల్‌మార్కింగ్.



**ఇదీ సంగతి..**

పసిడి కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని పెంచేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) పరిచయం చేసినదే ఈ గోల్డ్ హాల్‌మార్కింగ్ ప్రక్రియ. నగలు, నాణేలు, కడ్డీలు ఇతరత్రా బంగారు ఉత్పత్తుల నాణ్యతను తెలియపర్చడంలో ఇది చాలా ప్రధానం. దీని ప్రకారం ప్రతీ నగపై బీఐఎస్ మార్క్, బంగారం నాణ్యతను తెలియజేసే 22 క్యారెట్ 916 ప్రమాణం, 6 అంకెల డిజిటల్ హాల్‌మార్కింగ్ యూనిక్ ఐడీ (హెచ్‌యూఐడీ)లు ఉంటాయి. ఒక ఆభరణం మీద ఉన్న ఐడీ మరొక ఆభరణం మీద ఉండదు. సులభంగా ఆ ఐడీతో అన్ని వివరాలు తెలుస్తాయి. ఈ హాల్‌మార్కింగ్‌ను కేంద్ర ప్రభుత్వం నగల అమ్మకందారులందరికీ తప్పనిసరి చేసింది.

**బీఐఎస్ హాల్‌మార్క్**

ఇది మీరు కొనే బంగారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ద్వారా నిర్వహించే లైసెన్స్‌డ్ లాబొరేటరీలో పరిశీలించబడినది అన్నదాన్ని సూచిస్తుంది. అలాగే ఇవి తాము అమ్మిన బంగారు ఆభరణాలని సూచించేలా కొందరు జ్యుయెల్లర్స్ తమ సొంత యూనిక్ ఐడెంటిఫికేషన్ మార్క్‌లనూ నగలపై వేస్తున్నారు. సాధారణంగా వారి బ్రాండ్లు, దుకాణాల పేర్లతో ఇవి ముడిపడి ఉంటున్నాయి. మన దగ్గరుండే పాత బంగారు ఆభరణాలకూ హాల్‌మార్కింగ్ చేయించుకోవచ్చు. బీఐఎస్ నమోదిత జ్యుయెల్లర్స్ వద్దకు వెళ్లి వారి ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. లేదా బీఐఎస్ గుర్తించిన అస్సేయింగ్ అండ్ హాల్‌మార్కింగ్ సెంటర్ల (ఏహెచ్‌సీ)కు వెళ్లి అక్కడ ఈ పనిని చేసుకోవచ్చు. మీ నగల నాణ్యతను పరిశీలించిన తర్వాతే హాల్‌మార్కింగ్ జరుగుతుంది. చార్జీలు ఒక్కో బంగారు ఆభరణానికి రూ.45గా తీసుకుంటారు. వెండి వస్తువులకూ ఉంటుంది. అందుకు రూ.35 తీసుకుంటారు. కన్‌సైన్‌మెంట్ కోసమైతే కనీస చార్జీ బంగారానికి రూ.200, వెండికి రూ.150గా ఉంటుంది. వీటికి సర్వీస్ ట్యాక్స్, ఇతర చార్జీలు అదనం. బరువుతో సంబంధం లేకుండా ఈ చార్జీలు పడుతాయి. కొత్తవి షాపుల్లో కొంటున్నప్పుడైతే తయారీ, మజూరీ (మేకింగ్, వేస్టింగ్) చార్జీల్లో ఈ హాల్‌మార్క్ చార్జీలు కలువవు. వీటిని వేరుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక గతంలో నాలుగైదు సంకేతాలతో హాల్‌మార్కింగ్ ఉండేది. అదిప్పుడు మూడుకు తగ్గింది. కాబట్టి పాత హాల్‌మార్కింగ్‌కూ విలువ ఉంటుంది. అందులో హెచ్‌యూఐడీ లేదని ఆందోళన చెందనక్కర్లేదు.

**ప్యూరిటీ**


బంగారం నాణ్యతను క్యారెట్లలో కొలుస్తారు. 24 క్యారెట్ (99.9%) అంటే పూర్తిగా స్వచ్ఛమైన బంగారమే. మార్కెట్‌లో ఇది బిస్కట్లు, కడ్డీలు, నాణేల రూపంలో లభిస్తుంది. 22 క్యారెట్ (22%ఖ%916) అంటే అందులో 91.6 శాతం నాణ్యమైన బంగారం ఉంటుందన్నమాట. మనం కొనే ఆభరణాలు ఈ నాణ్యతతోనే ఉంటాయి. అచ్చంగా పసిడితోనే నగలు తయారుకావు. అందుకే రాగి, ఇతరత్రా లోహాలను కలపాల్సి ఉంటుంది. దానివల్ల నాణ్యత కొంత తగ్గుతుంది. ఇక 18 క్యారెట్ (18%ఖ%750) అంటే ఇందులో బంగారం 75 శాతం మాత్రమే ఉంటుంది. మిగతా 25 శాతం ఇతర లోహాలుంటాయి. 14 క్యారెట్ (14%ఖ%585)లో బంగారం పరిమాణం 58.5 శాతమే. క్యారెట్ ప్రామాణికత తగ్గినకొద్దీ ధరలూ తగ్గుతూంటాయి. అందుకే అత్యధిక ధరను పెట్టి కొనే నగలపై 22%ఖ%916 ఉంటుందన్నది గుర్తుంచుకోవాలి.






## 250 బ్యాంక్ శాఖలను తెరుస్తాం : కెనరా బ్యాంక్ సిఎండి వెల్లడి

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 11 శాతం వృద్ధితో రూ.4,015 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.3,606 కోట్ల లాభాలు ఆర్జించింది. గడిచిన క్యూ2లో కెనరా బ్యాంక్ గ్లోబల్ బిజినెస్ 9.42 శాతం పెరిగి రూ.23,59,344 కోట్లకు చేరింది. గ్లోబల్ డిపాజిట్లు 9.34 శాతం వృద్ధితో రూ.13,47,347 కోట్లుగా చోటు చేసుకుంది. మంగళవారం కెనరా బ్యాంక్ ఆర్థిక ఫలితాలను ఆ బ్యాంక్ ఎండి, సిఇఒ సత్యనారాయణ రాజు వెల్లడించారు. గతేడాది 200 కొత్త శాఖలను ప్రారంభించామన్నారు. ఈ ఏడాదిలో 250 కొత్త శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే 45 శాఖలను తెరిచామన్నారు. బ్యాంక్ స్థూల నిర్థక ఆస్తులు 42 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.99 శాతానికి పరిమితమయ్యాయన్నారు. 2023 ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో 1.41 శాతం నికర ఎన్‌పిఎలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రస్తుతం తమ బ్యాంక్ 9,658 శాఖలు, 9,881 ఎటిఎం కేంద్రాలను కలిగి ఉందన్నారు. విదేశాల్లో లండన్, న్యూయార్క్, దుబాయ్, ఐబియు గిఫ్ట్ సిటీల్లోనూ కార్యకలాపాలు కలిగి ఉందన్నారు.



## మారుతి లాభాల స్పీడ్‌కు బ్రేక్

### క్యూ2లో 18 శాతం తగ్గి రూ.3,102 కోట్లకు పరిమితం

న్యూఢిల్లీ : మారుతి సుజుకీ లాభాల స్పీడ్‌కు బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,102 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది రూ.3,786 కోట్లతో పోలిస్తే 18 శాతం తగ్గింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను ఉపసంహరించుకోవడంతో పాటు డెట్ మ్యూచువల్ ఫండ్లపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను రేట్లలో మార్పుల కారణంగా లాభాలపై ప్రతికూల ప్రభావం చూపాయని కంపెనీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. రూ.10 లక్షల లోపు ధర కలిగిన వాహన విక్రయాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తున్నదని, దేశీయ వాహన విక్రయాల్లో 80 శాతానికిపైగా వాటా వీటిదేనన్నారు. ఆదాయంలోనూ నిరాశే ఎదురైంది. ఏడాది క్రితం రూ.37,339 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం ఈసారికిరూ.37,449 కోట్లకే పెరిగింది. సంస్థ ఏకీకృత నికర లాభం రూ.3,716 కోట్ల నుంచి రూ.3,069 కోట్లకు తగ్గింది. ఈసారి రూ.35,589 కోట్ల ఆదాయం సమకూరింది. జూలై-సెప్టెంబర్‌లో సంస్థ 5,41,550 యూనిట్ల వాహనాలను విక్రయించింది. దేశీయంగా 4,63,834 వాహనాలను, 77,716 యూనిట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. దేశీయంగా కార్ల అమ్మకాలు నాలుగు శాతం తగ్గగా, అదే విధంగా ఎగుమతులు మాత్రం 12 శాతం చొప్పున పెరిగాయి.

## జియో పేమెంట్ సొల్యూషన్స్‌కు ఆర్బీఐ అనుమతి

న్యూఢిల్లీ : జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు చెందిన జియో పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్(జేపీఎస్ఎల్) భారీ ఊరట లభించింది. ఆన్‌లైన్ పేమెంట్ అగ్రిగ్రేటర్ లైసెన్స్‌ను రిజర్వుబ్యాంక్ నుంచి పొందింది. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007 చట్టం ప్రకారం జేపీఎస్ఎల్‌కు అనుమతినిచ్చినట్లు సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. ఈ నెల 28 నుంచి ఈ అగ్రిగ్రేటర్ సేవలను ప్రారంభించినట్లు జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ వెల్లడించింది.




## ఎస్‌బిఐ కార్డ్ లాభాలో తగ్గుదల

న్యూఢిల్లీ : ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 33 శాతం పతనంతో రూ.603 కోట్ల లాభాలు ప్రకటించింది. సంస్థ రెవెన్యూ 8 శాతం పెరిగి రూ.4,421 కోట్లకు చేరింది. వడ్డీ ఆదాయం 15.2 శాతం వృద్ధితో రూ.2,289.74 కోట్లుగా నమోదయ్యింది. స్థూల ఎన్‌పిఎలు 84 బేసిస్ పాయింట్లు పెరిగి 3.27 శాతానికి.. నికర ఎన్‌పిఎలు 31 బేసిస్ పాయింట్లు పెరిగి 1.19 శాతంగా చోటు చేసుకున్నాయి. గడిచిన త్రైమాసికంలో రూ.1,106 కోట్ల మొత్తాలను రద్దు చేసినట్లు వెల్లడించింది. గతేడాది ఇదే సమయంతో పోల్చితే 63 శాతం బాకీలను రద్దు చేసింది.




## స్విగ్గీ ఐపిఒ ధరల శ్రేణి రూ.371-రూ.390

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తన ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) ధరల శ్రేణీని రూ.371-390గా నిర్ణయిం చింది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం నవంబర్ 5న ఇష్యూ తెరువనుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం 6-8 వరకు కొనసాగనున్న ఈ ఇష్యూలో రూ.11,300 కోట్ల నిధుల సమీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రోసస్‌కు స్విగ్గీలో 31శాతం వాటా ఉంది. ఎంఐహెచ్ ఇండియా ఫుడ్ హోల్డింగ్స్ రూపంలో వాటాలు ఉన్నాయి. ఇందులో ఐదో వంతు వాటాను ఐపిఒలో భాగంగా విక్రయించే అవకాశాలున్నాయి.

## రెండోరోజూ లాభాల్లో సూచీలు

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ప్రారంభంలో భారీగా నష్టపోయిన సూచీలు.. బ్యాంకింగ్, చమురు రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. 600 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్.. ఒక దశలో 79,500 పాయింట్ల దిగువకు పడిపోయింది. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలకుతోడు బ్యాంకింగ్, క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడంతో 363.99 పాయింట్లు లాభపడి 80,369.03 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 127.70 పాయింట్లు ఎగబాకి 24,466.85 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ఆశాజనకంగా ఉండటం, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో తిరిగి సూచీలు లాభాల్లోకి రాగలిగాయి. ఎస్బీఐ షేరు అత్యధికంగా 5 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి. మారుతి, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రాలు నష్టపోయాయి. బ్యాంకింగ్ రంగ సూచీ అత్యధికంగా 2.20 శాతం లాభపడగా, ఆర్థిక సేవలు 2 శాతం, రియల్టీ 1.46 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.28 శాతం, యుటిలిటీ 1.26 శాతం పెరిగాయి.

# అమ్మకాలు అంతంతే..

ముంబై : బంగారం, వెండి దుకాణాల్లో ఈసారి ధనత్రయోదశి సందడి పెద్దగా కనిపించలేదు. మంగళవారం ఉదయం ఆరంభం నుంచే నీరసంగా మొదలైన వ్యాపారం.. రాత్రిదాకా అంతంతమాత్రంగానే సాగింది. దీంతో అధిక ధరలు కొనుగోళ్లకు అడ్డంకిగా మారాయన్న అభిప్రాయాలు నగల వర్తకుల నుంచి వినిపించాయి. ఈ క్రమంలోనే గత ఏడాదితో పోల్చితే ఈసారి సేల్స్ 10 శాతం పడిపోవచ్చని అంటున్నారు. నిరుడు ధనత్రయోదశికి ఉన్న ధరతో ప్రస్తుత ధరను చూస్తే 33 శాతం ఎగిసినట్టు గుర్తుచేస్తున్నారు. తులం 24 క్యారెట్ గోల్డ్ రూ.61,200 పలికింది. ఇప్పుడు రూ.81,400గా ఉన్నది. ఏడాది కాలంలో రూ.20,200 పెరుగుదల చోటుచేసుకున్నది. కాగా, ఏటా దీపావళికి రెండు రోజుల ముందు వచ్చే ఈ ధనత్రయోదశి రోజున బంగారం, వెండి, వజ్రాలు, ఇతరత్రా విలువైన లోహాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తే శుభం కలుగుతుందని అందరి (ముఖ్యంగా హిందువులు) నమ్మకం. అందుకే జ్యుయెల్లరీ మార్కెట్‌లో ఈ రోజుకు చాలా ప్రత్యేకత ఉంటూ వస్తున్నది.

**బాగుంది కానీ..**

ఈసారి ధనత్రయోదశి అమ్మకాలు గతంతో చూస్తే 10 శాతం తక్కువగా నమోదు కావచ్చని అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా అంటున్నారు. అయితే బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటా 11నిమిషాలదాకా ధనత్రయోదశి ముహూర్తం ఉన్నందున అమ్మకాలు పెరుగుతాయన్న విశ్వాసాన్నే మెహ్రా వ్యక్తం చేస్తున్నారు. అలాగే అధిక ధరల నేపథ్యంలో పరిమాణంపరంగా సేల్స్ తగ్గినా.. విలువపరంగా 20 శాతం ఎక్కువగా నమోదు కావచ్చన్నారు. 2, 3, 4, 5, 8 గ్రాముల బంగారు నాణేలతోపాటు గొలుసులు, చెవి కమ్మలు, బ్రేస్‌లెట్ల వంటి తేలికపాటి నగలకు గిరాకీ కనిపిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు రికార్డుస్థాయి ధరలు వ్యాపారావకాశాలను దెబ్బతీశాయని, అందుకే మార్కెట్‌లోకి కస్టమర్లు పెద్దగా రాలేదని జ్యుయెల్లర్స్ చెప్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా తులం పుత్తడి ధర గత వారం రూ.81,500 తాకడం గమనార్హం. సోమవారం రూ.400 తగ్గినా.. సేల్స్‌ను అది పెంచలేకపోయింది. నిజానికి దేశంలోకి వచ్చే పసిడి దిగుమతులపై ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సుంకాలు.. అమ్మకాలను పెంచుతాయన్న అభిప్రాయాలు వినిపించాయి. ఈ క్రమంలోనే 99.9 స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ గోల్డ్‌కు ఈసారి డిమాండ్ బాగానే ఉంటుందని ఎంఎంటీసీ-పీఏఎంపీ కూడా అంచనా వేసింది.

**రూ.60,000 కోట్లు..**

ధనత్రయోదశికి బంగారం, వెండి తదితర విలువైన లోహాల కొనుగోళ్లేగాక వాహనాలు, గృహాలు, ఇతరత్రా విలువైన గృహోపకరణాల అమ్మకాలూ జోరుగా సాగుతాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ధనత్రయోదశి విక్రయాల విలువ దేశవ్యాప్తంగా రూ.60,000 కోట్లుగా ఉండొచ్చని అఖిల భారత వర్తకుల సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేస్తున్నది. ఇందులో బంగారం వాటానే రూ.20,000 కోట్లుగా ఉంటుందని, వెండి అమ్మకాలు రూ.2,500 కోట్లుగా ఉంటాయని సీఏఐటీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అంటున్నారు. వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్ టెలివిజన్లు, మొబైల్ ఫోన్లు, మిక్సర్-గ్రైండర్లు, మైక్రోవేవ్ అవెన్లు, ఏసీలు ఇలా అన్నింటికీ గిరాకీ ఉంటుందని చెప్తున్నారు.

**మళ్లీ పెరిగిన బంగారం ధర**

బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. సోమవారం రికార్డు స్థాయిల నుంచి తగ్గిన గోల్డ్ రేట్లు.. మంగళవారం తిరిగి పుంజుకున్నాయి. దీంతో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ పుత్తడి విలువ రూ.300 పెరిగి రూ.81,400 పలికింది. ఇది శనివారం నమోదైన ఆల్‌టైమ్ హై రూ.81,500కు సమీప స్థాయి కావడం గమనార్హం. మరోవైపు వెండి ధర కిలో రూ.200 ఎగిసి రూ.99,700 వద్ద ఆగింది. పారిశ్రామిక, నాణేల తయారీదారుల నుంచి వచ్చిన డిమాండ్ కలిసొచ్చిందంటూ వ్యాపార సరళిని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాగా, నిరుడు ధనత్రయోదశి రోజున కిలో వెండి రూ.74,000 పలికింది. దీంతో ఏడాదిలో రేట్లు 35 శాతం పెరిగినైట్టెంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం ధర రూ.80,450గా, 22 క్యారెట్ రూ.73,750గా ఉన్నాయి. రూ.650, 600 చొప్పున పెరుగుదల కనిపించింది.





## స్టబ్స్, జోర్జి శతకాల మోత.. భారీ స్కోర్‌పై గురిపెట్టిన దక్షిణాఫ్రికా

మిర్పూర్ టెస్టులో జయభేరి మోగించిన దక్షిణాఫ్రికా రెండో టెస్టులోనూ దంచేస్తోంది. తొలి రోజు బంగ్లాదేశ్ బౌలర్లను ఉతికేస్తే ఓపెనర్ టోనీ డీ జోర్జి(141 నాటౌట్), యువకెరటం ట్రిస్టన్ స్టబ్స్(106)లు శతకాలతో చెలరేగారు. ఈ ఇద్దరి జోరుతో సఫారీల స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. బౌండరీలతో విరుచుకుపడిన స్టబ్స్ కెరీర్‌లో తొలి వంద కొట్టేసి బంగ్లాను వణికించాడు. మరోవైపు జోర్జి సెంచరీ తర్వాత కూడా దంచుడు ఆపలేదు. దాంతో, తొలిరోజు ఆట ముగిసే సరికి మర్క్‌రమ్ సేన 2 వికెట్ల నష్టానికి 307 పరుగులు చేసింది. ఛత్తోగ్రామ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా పట్టుబిగిస్తోంది. తొలి రోజు సఫారీ కుర్రాళ్లు టోనీ డి జోర్జి(141 నాటౌట్ : 198 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లు), ట్రిస్టన్ స్టబ్స్(106 : 211 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లు)లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. బంగ్లాదేశ్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ ఇద్దరూ సెంచరీలతో గర్జించారు. టాస్ గెలిచన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్ బ్యాటింగ్ తీసుకోగా.. సఫారీ జట్టు తమ ఇన్నింగ్స్‌ను ధాటిగా మొదలెట్టింది. తొలి వికెట్‌కు ఓపెనర్ టోనీ డీ జోర్జితో కలిసి 69 పరుగులు జోడించిన మర్క్‌రమ్(33)ను తైజుల్ ఇస్లాం బోల్తా కొట్టించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్టబ్స్ తన మార్క్ ఆటతో బంగ్లా బౌలర్లకు దడ పుట్టించాడు.మొదట జోర్జి శతకం సాధించగా.. స్టబ్స్ కూడా వందతో జట్టు స్కోర్ 250 దాటించాడు. సెంచరీ తర్వాత స్టబ్స్‌ను తైజుల్ బౌల్డ్ చేయడంతో బంగ్లా ఆటగాళ్లు ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. జోర్జీ మాత్రం జోరు తగ్గించకలేదు. డేవిండ్ బడింగ్‌హమ్(18) నిదానంగా ఆడడంతో దక్షిణాఫ్రికా ఆట ముగిసే సరికి 2 వికెట్లు కోల్పోయి 307 రన్స్ కొట్టింది.

## మూడో టెస్టుకూ కేన్ విలియమ్‌సన్ దూరం



న్యూజిలాండ్ సీనియర్ క్రికెటర్, మాజీ కెప్టెన్ కేన్ విలియమ్‌సన్ భారత్‌తో జరగనున్న మూడవ టెస్టు కూడా దూరం కానున్నాడు. ముంబైలో జరిగే ఆ మ్యాచ్‌కు విలియమ్‌సన్ అందుబాటులో ఉండరని కివీస్ తెలిపింది. గజ్జల నొప్పితో బాధపడుతున్న విలియమ్‌సన్ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. భారత్‌తో జరిగిన తొలి రెండు టెస్టులకు కూడా కివీస్ మాజీ కెప్టెన్ దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్ 2–0 ఆధిక్యంతో ఉన్నది. నవంబర్ ఒకటో తేదీ నుంచి వాంఖడే స్టేడియంలో మూడవ టెస్టు జరగనున్నది. కేన్ విలియమ్‌సన్ ఆరోగ్యం ప్రస్తుతం మంచి స్థితిలోనే ఉన్నా.. అతను జట్టుతో కలవడం లేదని కోచ్ గ్యారీ స్టడ్ తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో అతనికి పూర్తి రెస్టు ఇస్తున్నట్లు చెప్పాడు. ఇంగ్లండ్‌తో నవంబర్ 28వ తేదీ నుంచి క్రైస్ట్‌చర్చ్‌లో తొలి టెస్టు జరగనున్నది.

# ముంబై టెస్టుకు 'ఫ్లయింగ్ కిస్' పేసర్.. తుది జట్టులో ఉండేదెవరో..?



స్వదేశంలో పెద్ద జట్లను సైతం మట్టికరిపించిన భారత జట్టు తొలిసారి తడబడుతోంది. న్యూజిలాండ్‌కు పోటీ ఇవ్వలేక 12 ఏండ్ల తర్వాత టెస్టు సిరీస్ కోల్పోయిన టీమిండియా విజయం కోసం నిరీక్షిస్తోంది. వరుసగా బెంగళూరు, పుణే టెస్టులో ఓడిన రోహిత్ సేన ముంబైలో భారీ తేడాతో గెలిస్తేనే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు మెరుగుపడుతాయి. అందుకని ఎట్టి పరిస్థితుల్లోనే వైట్‌వాష్ తప్పించుకోవాలనుకుంటున్న భారత్.. 'ఫ్లయింగ్ కిస్' పేసర్‌ను స్క్వాడ్‌లోకి తీసుకుంది. ఐపీఎల్‌లో అదరగొట్టి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎంపికైన హర్షిత్ రానాను సెలెక్టర్లు ముంబై టెస్టు కోసం పిలిచారు. అలాగని పేస్ యూనిట్‌లో ఎవరూ గాయపడలేదు. అయినా సరే.. హర్షిత్‌ను తీసుకోవడానికి కారణం లేకపోలేదు. ఎందుకంటే.. రెండు టెస్టుల్లోనూ యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్.. పుణేలో ఆకాశ్ దీప్ లను న్యూజిలాండ్ బ్యాటర్లు ఉతికేశారు. ఈ నేపథ్యంలో సిరీస్‌లో బోణీ కొట్టాలంటే వైవిధ్యమైన పేసర్ అవసరం అనివార్యమైంది. అందుకని హెడ్‌కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మలు హర్షిత్‌ను మళ్లీ వెనక్కి పిలిచారు. కివీస్‌తో మూడు టెస్టుల సిరీస్‌కు ట్రావెల్ రిజర్వ్‌గా ఎంపికైన హర్షిత్‌కు తొలి రెండు టెస్టుల్లో చోటు దక్కలేదు. దాంతో, పేసర్‌ను రంజీ ట్రోఫీ ఆడేందుకు అనుమతించాలని ఢిల్లీ జట్టు కోరింది. అందుకని బీసీసీఐ పుణే టెస్టు సమయంలో హర్షిత్‌ను స్క్వాడ్ నుంచి విడుదల చేసింది.

# న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్.. ఇంగ్లండ్ స్క్వాడ్‌లో యువ ఆల్‌రౌండర్



సుదీర్ఘ ఫార్మాట్‌లో బజ్‌బాల్ ఆటతో సంచలనాలు సృష్టించిన ఇంగ్లండ్ ఆసియా గడ్డపై సిరీస్ కోల్పోయింది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో గెలుపొందినా.. వరుసగా రెండు మ్యాచుల్లో పాకిస్థాన్ చేతిలో చిత్తుగా ఓడింది. ఈ ఓటమి బాధ నుంచి తేరుకునేందుకు ఇంగ్లండ్ మరో సిరీస్‌కు సిద్ధమైంది. టీమిండియాపై వరుస విజయాలతో సిరీస్ గెలుపొందిన న్యూజిలాండ్‌తో ఇంగ్లీష్ టీమ్ తలపడనుంది. అందుకని బెన్ స్టోక్స్ సారథిగా సెలెక్టర్లు 16 మందితో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. ఫార్మాట్ ఏదైనా గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇచ్చే ఇంగ్లండ్ బోర్డు ఈసారి కూడా బలమైన స్క్వాడ్‌ను ఎంచుకుంది. జాతీయ జట్టులో చోటు కోసం నిరీక్షిస్తున్న యువ ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ కు తొలిసారి అవకాశమిచ్చారు. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అయిన జాకబ్ వార్విక్‌షైర్ జట్టు తరఫున అద్భుతంగా రాణిస్తున్నాడు. అందుకని పితృత్వ సెలవుల్లో ఉన్న జేమీ స్మిత్ స్థానంలో అతడిని ఎంపిక చేశారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో వెనకబడిన ఇంగ్లండ్ నవంబర్‌లో కివీస్ గడ్డపై మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది.

## రిటైర్మెంట్ ప్రకటించిన మాథ్యూ వేడ్



ఆస్ట్రేలియా క్రికెటర్ మాథ్యూ వేడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. 2021 టీ20 వరల్డ్‌కప్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టులో అతను సభ్యుడిగా ఉన్నాడు. ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టాడతను. అయితే ఆట నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు మంగళవారం ప్రకటించాడు. కానీ కోచింగ్ బాధ్యతలను తీసుకోనున్నట్లు చెప్పాడు. 36 ఏళ్ల మాథ్యూ వేడ్ ఆస్ట్రేలియా తరఫున 36 టెస్టులు, 97 వన్డేలు, 92 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టాస్మానియా, బిగ్‌బాష్ లీగ్‌లో హోబర్ట్ తరఫున దేశవాళీ క్రికెట్‌లో ఆడనున్నాడు. ఇటీవల జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో మాథ్యూ వేడ్ చివరిసారి ఆస్ట్రేలియా తరఫున అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. కోచింగ్ గురించి చాన్నాళ్లుగా ఆలోచిస్తున్నట్లు వేడ్ తెలిపాడు. క్రికెట్ ఆస్ట్రేలియా తన ఎక్స్ అకౌంట్‌లో వేడ్ రిటైర్మెంట్ ప్రకటన రిలీజ్ చేసింది.

## ఏటీపీ ఫైనల్స్‌లో బోపన్న.. నాలుగో భారతీయుడిగా రికార్డు



భారత స్టార్ టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న మరో ఘతన సాధించాడు. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలిచిన బోపన్న ఏటీపీ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. దాంతో, ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో ఆడనున్న నాలుగో భారతీయుడిగా బోపన్న రికార్డు సృష్టించనున్నాడు. డబుల్స్ భాగస్వామి మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా)తో కలిసి బోపన్న ఈ ఏడాది ఆఖర్లో ఏటీపీ ఫైనల్స్ బరిలోకి దిగనున్నాడు. రోలెక్స్ పారిస్ మాస్టర్స్ టోర్నీ నుంచి నాథనీల్ లామ్మన్స్, జాక్సన్ విత్రోల జోడీ నిష్క్రమించడంతో బోపన్న ద్వయానికి అవకాశం వచ్చింది.


## 'గుంటూరు కారం'పై అసంతృప్తి లేదు..!



ఇలాంటి ఆఫర్ ఇవ్వకున్నా బాగుండేది అంటూ కొందరు ఆ సమయంలో మీనాక్షి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమెకు మద్దతుగా నిలవడం జరిగింది. వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన గుంటూరు కారం సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల నటించగా మీనాక్షి చౌదరి ఒక చిన్న పాత్రలో నటించింది. కథలో అసలు ప్రాముఖ్యత లేని పాత్ర ఇచ్చి మీనాక్షికి త్రివిక్రమ్ అన్యాయం చేశారు అంటూ కొందరు కామెంట్స్ చేశారు. ఇలాంటి ఆఫర్ ఇవ్వకున్నా బాగుండేది అంటూ కొందరు ఆ సమయంలో మీనాక్షి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమెకు మద్దతుగా నిలవడం జరిగింది. గుంటూరు కారం సినిమా ఆమెకి పెద్దగా పేరు తెచ్చింది లేదు. అయినా కెరీర్ పరంగా ఆమెకు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ఇదే ఏడాదిలో ఆమె నటించిన సూపర్ స్టార్ విజయ్ తో నటించిన ది గోట్ సినిమా విడుదల అయింది. ఆ సినిమాకి మంచి మార్కులు పడ్డాయి.




## నమో ఈశ్వర..



మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. అర్జున్ జంధ్యాల దర్శకుడు. సోమినేని బాలకృష్ణ నిర్మాత. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని 'నమో ఈశ్వర' అనే పాటను సోమవారం విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరచిన ఈ గీతాన్ని శ్రీనివాసమౌళి రచించారు. శివున్ని స్తుతిస్తూ చక్కటి అధ్యాత్మిక భావాలతో ఈ పాట సాగింది. హీరో అశోక్ గల్లా ఇంటెన్స్ లుక్‌లో కనిపించారు. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020